రైతే దేశానికి భరోసా
వ్యవసాయమే ప్రగతికి చార్వి

రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక

• సంపుటం : 01
• సంచిక : 01
• తేది : 25-05-2024
: శుక్రవారం
• పేజలు : 08

ఆదిత

వ్యవసాయ పత్రిక

(టీ మీడియా అనుబంధం)



1 రెండేళ్ల వయసే.. చెట్టునిండా 49 పనసకాయలు!



ఖమ్మం జిల్లా, కొణిజర్ల: సాధారణంగా పనస చెట్టు కాపు కాయడానికి చాలా ఏళ్లు పడుతుండగా.. కోణిజర్లకు చెందిన దొండపాటి శివాని ఇంటి ఆవరణలోని పనస చెట్టు మాత్రం అందదిసీ ఆశ్చర్యపరుస్తోంది. రెండేళ్ల క్రితం కడియం నుంచి తెచ్చి, నాటిన ఈ మొక్కకు ప్రస్తుతం ఏకంగా 49 పనసకాయలు కాపాయి. పెండె డశలో కొన్ని కాయలను తొలగించినప్పటికీ చెట్టుపై ఇన్ని కాయలు ఉండటం విశేషం. చిన్న వయసులోనే అధిక దిగుబడి రావడంతో స్థానికులు ఈ చెట్టును చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు. శివాని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి ఆవరణలోనే పనసపండ్ల జాక్‌పాట్ తగిలిందంటూ స్థానికులు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు.

2 ఆవులు, గేదెలకు చర్మంపై పెద్ద బొబ్బలు, పుండ్లు!


లంపీ స్కిన్ వ్యాధి అనుమానం



కామారెడ్డి: పట్టణంలోని రామ్ మందిర్, స్టేషన్ రోడ్డ్, వీక్లీ మార్కెట్ రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో సంచరిస్తున్న ఆవులు, గేదెలకు చర్మంపై పెద్ద బొబ్బలు, పుండ్లు పర్వడుతుండటంతో స్థానికులు అందోళన వ్యందుతున్నారు. పశువులు మేత మేయలేక, నడమలేక ఇబ్బందులు పడుతున్నాయని పశువ్రమికులు చెబుతున్నారు. లక్షణాలను బట్టి ఇది లంపీ స్కిన్ వ్యాధి అయి ఉండొచ్చిని అనుమానిస్తున్నారు. అయితే వ్యాధిని అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది. వైరస్ వ్యాప్తి చెందకుండా జిల్లా యంత్రాంగం, పశువైద్య అధికారులు వెంటనే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. వ్యాధిగ్రస్త పశువులకు చికిత్స అందించి, ఇతర పశువులకు వ్యాధి సోకకుండా నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

3 సర్వర్ డౌన్..ఓటీపీలు రావు!

భూ భారతి సేవలతో రైతులు, నిర్వాహకుల అవస్థలు



తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి పోర్టల్‌లో సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా సర్వర్ బజీ, ఎర్రర్ 402 పంటి సమస్యలు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ చెల్లింపులు, డాక్యుమెంట్ల అప్‌లోడ్, సిటిజన్ లాగిన్ సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెల్వొంటున్నారు. సరైన యూజర్ నేమ్, పాస్‌వర్డ్ సమోదు చేసినా లాగినే కాకపోవడం, ఓటిపీ సమస్యలు, ఎక్కువసేపు లోడింగ్ కావడం వల్ల పనులు నిలిచిపోతున్నాయని వాపోతున్నారు. ఈ పరిస్థితుంతో రైతులు, ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి వస్తోందని అంటున్నారు. ధరణి స్థానంతో భూ భారతి తీసుకొచ్చినా సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే సాంకేతిక సమస్యలను పరిష్కరించి, పోర్టల్ సేవలను నిరంతరాయంగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి
ఆహార భద్రత | సమృద్ధి భారత్

Follow Us :

T MEDIA